## భూమాత ఆశీర్వచనము

సర్వోన్నతమైన పరమాత్మకు
దివ్య పితా, దివ్య మాతా
నా పూర్ణాత్మకు
నా ఆధ్యాత్మిక మార్గదర్శకులకు, సహాయకులకు మరియు గురువులకు
సమస్త ఆధ్యాత్మిక, మార్గదర్శకులకు, సహాయకులకు మరియు గురువులకు
సమస్త చికిత్సా దేవదూతలకు
భూమాత సంరక్షకులకు
భూమాత మీది అన్ని ప్రకృత జీవులకు
సర్వోన్నత కర్మ మండలికి
భగవాన్ భూమాత మీద సకలప్రాణులకు నీ యొక్క ఆశీస్సులను
అందించు సాధనముగా ఉండుటకు నాకు నీ యొక్క దివ్య ఆశీస్సులను
అందించమని సవినయముగా ప్రార్థించుచున్నాను. తదనుగుణముగా
దయచేసి దిశానిర్దేశము చేస్తూ రక్షణ ఇవ్వండి.
నేనే తాను
భూమాత మీద దివ్యకాంతి, దివ్యశక్తి, దివ్యజ్ఞానము
ప్రసాదించండి.
భూమాత మీద ఐకమత్యమును మరియు ఏకత్వమును నిరోధిస్తున్న
వ్యతిరేక శక్తినంతటిని దివ్య కాంతితో దహింపచేయండి.
భూమాత మీద కాంతి మరియు ఐక్యత ఉండనివ్వండి.
భూమాత మీద ఆహారం, జలం మరియు సంపద
సంవృద్ధిగా వుండనివ్వండి.
భూమాత పునశ్చైతన్యం పొందుగాక
అన్ని ప్రాణులలో అనంతమైన ప్రేమ, దయ, కరుణ,
ఆనందము మరియు ఆధ్యాత్మికత ఉండనివ్వండి.
భూమాత మీద భగవంతుని సేవకులందరిని దివ్యకాంతి,
దివ్యశక్తి, దివ్యజ్ఞానము మరియు దివ్యవిజ్ఞానముతో
ప్రకాశించునట్లు ఆశీర్వదించండి.
భగవాన్ ప్రతి ఒక్కరిలోని సర్వభయాలను, సంశయాలను
పారద్రోలి అందరిలో ఏకత్వమును ప్రసాదించండి.
భగవాన్ కృతజ్ఞతలు, కృతజ్ఞతలు, కృతజ్ఞతలు.

Copyright © all rights reserved 

## స్థల ఆశీర్వచనము
## (ఇల్లు, ఆఫీసు, దేవాలయము, ఖాళీస్థలము మొ॥)

సర్వోన్నతుడైన భగవంతునకు
దివ్య పితా, దివ్య మాతా
నా పూర్ణాత్మకు
నా ఆధ్యాత్మిక మార్గదర్శకులకు, సహాయకులకు మరియు గురువులకు
సమస్త ఆధ్యాత్మిక, మార్గదర్శకులకు, సహాయకులకు మరియు గురువులకు
సమస్తచికిత్సా దేవదూతలకు మరియు దేవ ప్రాణులకు
సర్వోన్నత కర్మ మండలికి
భగవాన్ ఈ స్థలములోని సకలప్రాణులకు నీ యొక్క ఆశీస్సులను
అందించు సాధనముగా ఉండుటకు నాకు నీ యొక్క దివ్య
ఆశీస్సులను అందించమని సవినయముగా ప్రార్థించుచున్నాను.
తదనుగుణముగా దయచేసి దిశానిర్దేశము చేస్తూ రక్షణ ఇవ్వండి.

నేనే తాను
ఈ స్థలములో దివ్యకాంతిని సమృద్ధిగా ప్రవేశపెట్టు.
ఆ దివ్యకాంతి దివ్యాగ్నియై వ్యతిరేక శక్తినంతటిని దహింపచేసి తిరిగి
కాంతిగా మార్పు చెందనివ్వు ఈ దివ్యకాంతి ఈ స్థలము యొక్క ప్రతిభాగములో
నిండి పోవునట్లు చేయుము. ఇక్కడ అగ్ని, అగ్ని, అగ్ని, మరియు దివ్యమైన
అగ్ని ఉండునట్లు చేయుము.

ఈ స్థలములో దివ్యప్రేమ, దివ్య కరుణ, దివ్య దయ, సమృద్ధ స్వాస్త్యశక్తి,
అంతులేని సంపద, అమితానందము, సమృద్ధ దివ్యఏకత్వము ఆధ్యాత్మికత
మరియు పరమానందములు ఉండునట్లు ఆశీర్వదించండి.

దయచేసి అందరిలోనున్న సర్వభయాలను, సంశయాలను పారద్రోలండి.

స్వస్థతకోసం వచ్చే ప్రతి ఒక్కరికి స్వస్థత నివ్వండి.
ప్రతి ఒక్కరికి జ్ఞానము మరియు విజ్ఞానము అందించండి.
దు:ఖమునంతటిని తొలగించి సుఖసంతోషాలతో వుండునట్లు ఆశీర్వదించండి.

ప్రతి ఒక్కరిని అనంతమైన సంపదలతో ఉండునట్లు ఆశీర్వదించండి.

ప్రతి ఒక్కరిని ఇవ్వడానికి పంచుకోవడానికి ఇష్టపడునట్లుగా చేయండి.

అందరిలో ఏకత్వము ఉండునట్లుగా చేయండి.
ప్రతి ఒక్కరి హృదయములో శాంతి, ఏకత్వము మరియు
ఐకమత్యము ఉండనివ్వండి.
ఇక్కడ ఉన్న ప్రాణులన్నింటిలో అనంతమైన దివ్యకాంతి,
దివ్యశక్తి, దివ్యప్రేమ, దివ్యకరుణ, దివ్యదయ, దివ్యజ్ఞానము,
దివ్యవిజ్ఞానము మరియు ఆధ్యాత్మికత నిండిఉండునట్లు ఆశీర్వదించండి.

స్థలరక్షకులను దివ్య మార్గదర్శనముతో స్వచ్ఛ సేవానిరతి
మరియు నిజాయితీతో ఉండునట్లు ఆశీర్వదించండి.
భగవాన్ కృతజ్ఞతలు, కృతజ్ఞతలు, కృతజ్ఞతలు.

Copyright © all rights reserved 

# వ్యక్తియొక్క ఆధ్యాత్మిక శక్తిని వృద్ధిచేయుటకు మరియు పరమాత్మతో అనుసంధానము చేయుటకు సంబంధించిన ప్రార్థన.

**ఈ ప్రార్థన చదివేటప్పుడు మీ చుట్టూ
కాంతి ఆవరించివున్నట్లు భావన చెయ్యాలి.**

నేను దివ్యాగ్ని యొక్క అంశను.
దైవము కోరుకొనే స్వశ్ఛతను నేను (3 ని॥లు)

(పై రెండు వాక్యాలను మీయిల్లు, కార్యక్షేత్రం, గ్రామము, నగరము, దేశము, పిల్లలు, భర్త, భార్య లేదా ఇతర వ్యక్తి ఎవరికోసం అయిన చదువవచ్చును.
ఉదా॥ మా యిల్లు దివ్యాగ్ని నిలయము,
మా యిల్లు దైవం కోరుకొనే స్వశ్ఛతగా వున్నది)

భూగ్రహము దివ్యాగ్ని నిలయము
భూమి దైవము ఆశించే పవిత్రత కలిగివున్నది. (1ని)
భగవాన్ ఈ రోజు నేనున్న ఈ స్థితికి కృతజ్ఞతలు. (3॥సార్లు)

నా లోని మంచిని లేదా చెడులను నేను సమగ్రంగా, సంపూర్ణంగా, సచేతనత్వముతో స్వీకరిస్తున్నాను. (3॥సార్లు)

ప్రతి ఒక్కరూ సంతోషము, సంపద, ఆరోగ్యములతో వర్ధిల్లుగాక. (3॥సార్లు)

ప్రతి జీవీ అనంతమైన ప్రేమ, దయ, కరుణ, ఆధ్యాత్మికత కలిగివుండునట్లు ఆశీస్సులు పొందుగాక.
ఆ దివ్యకాంతి ఎల్లప్పుడూ వారితో వుండుగాక. (3॥సార్లు)

Copyright © all rights reserved 

## నేను

నేను ఈ భౌతిక శరీరాన్ని కాదు
నేనే తాను (7సె॥ నిశ్శబ్ధము)

నేను ఈ చెడు భావోద్వేగాన్ని కాదు
నేనే తాను (7సె॥ నిశ్శబ్ధము)

నేను ఈ చెడు ఆలోచనను కాదు
నేనే తాను (7సె॥ నిశ్శబ్ధము)

నేను ఈ చెదిరిన మనస్సును కాదు
నేనే తాను (7సె॥ నిశ్శబ్ధము)

నేను ఆత్మను
నాశరీరము  నా ఆత్మకు దేవాలయము

నేను ఒక దివ్యప్రకాశమును
భగవంతుడు నా సృష్టికర్త
నేను భగవంతునితో కలపబడి ఉన్నాను.

రోజు రోజుకు నేను నాకర్మలను సంతులనము చేసుకుంటున్నాను.
నేను భగవంతుని దివ్య నిర్ధేశాన్ని ప్రణాలికను స్వీకరిస్తున్నాను.
నేను భగవంతుని పరిపూర్ణత్వముతో తయారు కాబడిన తనువు, మనస్సు మరియు ఆత్మరూపముతో వ్యక్తమవుతున్నాను

నేను భగవంతుని పవిత్రతను మరియు ప్రతిరూపాన్ని

నేనే తాను ॥ 3 సార్లు॥

నేను భగవంతునితో కలపబడి ఉన్నాను.
నేను భగవంతునితో కలపబడి ఉన్నాను.

Copyright © all rights reserved 

## నేను కాంతిని

నేను కాంతిని, ప్రకాశిస్తున్న కాంతిని, ప్రచండమైన కాంతిని, జ్వలించే కాంతిని

భగవంతుడు నా అంధకారాన్ని తొలగించి కాంతిగా మారుస్తున్నాడు.

ఈ రోజు నేను సూర్య ప్రసరణకు మూలకేంద్రముగా ఉండుట వలన, మానవుని ఆలోచనా భావాలకు అతీతంగా ఒక సజీవ కాంతి పుంజము నా ద్వారా ఒక స్పటిక శక్తిగా ప్రవహిస్తుంది.

నేను భగవంతుని యొక్క బహిర్ముఖాన్ని.

నాలో శక్తివంతమైన నీటి ప్రవాహంలా ప్రసరించే కాంతి వలయం నన్ను ఆవరించియున్న అంధకారాన్ని సమసిపోయేలా చేస్తున్నది.
ఆ కాంతిని నేనే నేనే నేనే.

నేను కాంతిలోనే జీవిస్తున్నాను. జీవిస్తున్నాను. జీవిస్తున్నాను.

నేను పరిపూర్ణ కాంతిని.

నేను పవిత్ర భావమైన కాంతిని.

నేను కాంతిని, కాంతిని, కాంతిని,

స్వర్గలోకము యొక్క ఆశయములన్నింటికి బలం చేకూరుస్తూ, నేను ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా కాంతిని వ్యాపింపజేస్తూ భగవంతుని ఆశీర్వాదము నందిస్తున్నాను.

నేను కాంతిని, కాంతిని, కాంతిని.

Copyright © all rights reserved 